క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కె.రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ జైన్ మందిర్, చిత్రా లేఅవుట్, ప్రజయ్ నివాస్, రాఘవేంద్రనగర్, సామనగర్, సౌత్ ఎండ్‌పార్కు, గణేశ్ నగర్, శివంహిల్స్, వీరభద్ర నగర్ సీతారామాపురం, విజయానగర్ కాలనీ, స్వాతి రెసిడెన్సీ ఫీడర్ల పరిధిలోని కాలనీలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు. 11కేవీ ఫ్రూట్‌మార్కెట్, అష్టలక్ష్మీ దేవాలయం, న్యూ నాగోలు ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

బహుమతుల ప్రదానం



ప్రశంసా పత్రం అందుకుంటున్న విద్యార్థిని

బడంగ్‌పేట్: బాలాపూర్ మండలం బడంగ్‌పేట లార్డ్స్ ఒలంపియాడ్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు బహుమతులు అందచేశారు. సంక్రాంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నృత్య పోటీలు నిర్వహించారు. కళాసాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాసేవారత్న అవార్డులను, ప్రశంసా పత్రాలను అందచేశారు. విద్యార్థినీ విద్యార్థులు అన్ని రంగాలల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బీరప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ అనురాధ, ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా జర్నలిస్ట్ చందర్



చందర్‌ను సన్మానిస్తున్న మాల మహానాడు నాయకులు

బడంగ్‌పేట్: ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ మెంబర్‌గా బడంగ్‌పేటకు చెందిన ఓ పత్రిక విలేకరి చందర్‌ను ఇటీవల ఎన్నుకున్నారు. శుక్రవారం మాల మహానాడు జాతీయ నాయకుల ఆధ్వర్యంలో చందర్‌ను ఘనంగా సన్మానించారు. మరింత ఉన్నత శిఖరాలు ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు శ్రీకృష్ణ, కృష్ణ, పవన్, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి బి.మహేందర్, భాస్కర్, కురుమూర్తి, శేఖర్, రాజు తదితరులున్నారు.

పరామర్శ

కడ్తాల్: మండల పరిధిలోని ముద్వీన్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చల్లా రాంరెడ్డి తండ్రి చల్లా మోహన్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, సూదిని రాంరెడ్డి, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు శుక్రవారం ఉదయం ముద్వీన్‌కు చేరుకుని, మోహన్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఎంఈఓ సర్దార్, ప్రజాప్రతినిధులు, నాయకులు వెంకటేశ్వరరావు, రాములుగౌడ్, భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, సత్యంరెడ్డి, బాలస్వామి, జంగయ్య, జహంగీర్ అలీ, నరేశ్, రాంచంద్రయ్య, సుమన్, భీష్మాచారి, సుమన్‌గౌడ్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

మంత్రి దృష్టికి డ్రైనేజీ సమస్య



సమస్యను పరిశీలిస్తున్న కొండల్‌రెడ్డి

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వర కాలనీ రోడ్‌నెం-1, ఎరుకల బస్తీలలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి అన్నారు. విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. శుక్రవారం కాలనీలో డివిజన్ అధ్యక్షుడు మహేందర్ యాదవ్‌తో కలిసి ఆయన పర్యటించారు. మంత్రి సహకారంతో త్వరలో పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తామన్నారు. కొన్ని రోజులుగా పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్యను అధికారులు పరిష్కరించకపోవడం దారుణమన్నారు. డ్రైన్ లైన్ సమస్యను వాటర్‌వర్క్స్ డీజీఎం సరితకు వివరిస్తూ ప్రతిపాదన చేయించారు. త్వరలో శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ నాయకులు ప్రత్యూష్, హైదర్‌పాషా, ఫయాజ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ దేశానికే ఆదర్శం



మీర్‌పేట: శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న టీకేఆర్



హుడాకాంప్లెక్స్: శిబిరాన్ని పరిశీలిస్తున్న అనిత

మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

మీర్‌పేట: సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలోని తీగల రాంరెడ్డి స్మారక భవనంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి కంటి పరీక్షలు చేయించుకున్నారు. రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజల కళ్లలో కాంతులు నింపాలన్న ఉద్దేశంతో సీఎం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో కంటివెలుగు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి ఎంతో మంది పేదలకు పరీక్షలు చేసి అద్దాలను అందించామని ఆయన గుర్తుచేశారు. ప్రతీ ఒక్కరూ కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని కృష్ణారెడ్డి సూచించారు. ఆయన వెంట డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, మాజీ సర్పంచ్ పాండుగౌడ్, నాయకులు తీగల సాయినాథ్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అంధత్వ నివారణ కోసమే..

హుడాకాంప్లెక్స్: అంధత్వ నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటివెలుగు కార్యక్రమం చేపట్టిందని సరూర్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అనితారెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని వేంకటేశ్వర కాలనీ కమ్యూనిటీహాలులో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. కంటి పరీక్షలకు వచ్చే వృద్ధులకు కుర్చీలు, తాగునీటి వసతులు కల్పించాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ ముదిరాజ్, సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, రాఘవేంద్రగుప్తా, నగేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ సమ్మేళనం



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

కందుకూరు: మండల పరిధిలోని గుమ్మడవెల్లిలోని కాకి సత్యనారాయణ ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 21న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు శుక్రవారం పార్టీ నాయకులు వెల్లడించారు. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. శనివారం ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ సమ్మేళనం సాయంత్రం 5గంటలవరకు కొనసాగుతుందన్నారు. మంత్రి సబితారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమావేశానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహారెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు కృష్ణరాంభూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బాబు, సందీశ్వర్, దేవీలాల్‌నాయక్, సదానంద్‌గౌడ్, రాజు, రాంరెడ్డి, అంజయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

శివగంగ రాజరాజేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం రాజేశ్వరీ దేవి అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, మంత్ర పుష్పం, పుష్పాలంకరణ పూజలు చేశారు. శివుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. శుక్రవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శివగంగ రాజరాజేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సుధీర్ గౌడ్, ఆలయ డైరెక్టర్లు, పూజారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణమే సురక్షితం



కళాకారులతో ప్రచారం చేయిస్తున్న మిధాని డిపో మేనేజర్ ఆంజనేయులు

- మిధాని డిపో మేనేజర్ ఆంజనేయులు
- బాలాపూర్‌లో కళాకారులతో వినూత్న ప్రచారం

మీర్‌పేట: ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం సురక్షితమని మిధాని డిపో మేనేజర్ ఆంజనేయులు అన్నారు. ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని కోరుతూ శుక్రవారం మీర్‌పేట కార్పొరేషన్ పరిధి బాలాపూర్ చౌరస్తాలో కళాకారులతో వినూత్న ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించారు. 27 బస్సులతో ప్రారంభమైన ఆర్టీసీ నేడు పది వేలకు పైగా విస్తరించిందని, ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందిస్తోందని అన్నారు. ప్రజల ఆదరణతో తెలంగాణ ఆర్టీసీ రోజు రోజుకు అభివృద్ధి చెందుతోందని చెప్పారు. రూ.100కే రోజంతా నగరంలో ప్రయాణం చేయవచ్చని, విద్యార్థులు, దివ్యాంగులకు ప్రత్యేకమైన పాసులను అందజేయడంతో పాటు తిరుమల వెంకన్న దర్శనం కూడా చేయిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాల బారిన పడొద్దని, సుఖవంతమైన ప్రయాణం కోసం ఆర్టీసీలో ప్రయాణించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కుమార్, బీ.ఎస్.గౌడ్, కృష్ణ, గణేశ్, యాదయ్య, పరమేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసు పునఃప్రారంభించాలి



మిధాని డీఎంకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

బడంగ్‌పేట్: ఆర్టీసీ సబర్బన్ బస్సు సర్వీసును పునఃప్రారంభించాలని బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కార్పొరేటర్ భీమిడి స్వప్నతో కలసి మిధాని డిపో మేనేజర్ ఆంజనేయులు, రీజినల్ మేనేజర్ జగన్‌కు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం కార్పొరేటర్ స్వప్న మాట్లాడుతూ.. గతంలో 30వ డివిజన్‌లోని ఏజీఆర్, రోమా 2, 3, 4, ఎంసీఆర్ కాలనీ, లక్ష్మీదుర్గ, సుమా ప్యారడైజ్, సబితాఇంద్రారెడ్డి కాలనీ, ద్వారకాహిల్స్‌తో పాటు సుమారు 15కాలనీలను కలుపుతూ.. రెగ్యులర్‌గా బస్సు వచ్చేది. బడంగ్‌పేట నుంచి సికింద్రాబాద్ వరకు బస్సులు నడిచేవి. కొంత కాలంగా డ్రైనేజీ, రోడ్డు మరమ్మతులు జరుగుతుండటంతో బస్సుల రాకపోకలను నిలిపివేశారు. ప్రస్తుతం రోడ్లన్నీ బాగు చేశారని, దీంతో సాఫీగా రాకపోకలు జరపవచ్చన్నారు. బస్సు ఆక్యుపెన్సీని పెంచే బాధ్యత తమదేనని చెప్పారు. పలు కాలనీలకు చెందిన ప్రజలను బస్సులోనే ప్రయాణాలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అందుకే బస్సును పునరుద్ధరించాలని కోరారు.

గొల్లకురుమల సంక్షేమానికి ప్రాధాన్యం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సర్పంచ్ తదితరులు

నేదునూరు సర్పంచ్ రామకృష్ణారెడ్డి

కందుకూరు: గొర్రెలు, మేకల పెంపకందార్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని నేదునూరు సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని నేదునూరులో జీఎంపీఎస్(గొర్రెలు, మేకల పెంకందార్ల సంఘం) 2023 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను పెంపకందార్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఏఈఓ వాహిణి, జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు ఎ.పాలేశ్, గ్రామ అధ్యక్షుడు వి.యాదయ్య, సంఘం నాయకులు కె.రాములు, పి.మహేందర్, కె.చెన్నయ్య, బి.జంగయ్య, ఎన్.లక్ష్మయ్య, బి.సుధాకర్, బి.ఆంజనేయులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- కనీస వేతనం రూ. 21 వేలు ఇవ్వాలి
- జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా

ఎల్బీనగర్: జీహెచ్‌ఎంసీ ఎల్బీ నగర్ జోన్ పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి, జీహెచ్‌ఎంసీ రంగారెడ్డి జిల్లా యూనియన్ అధ్యక్షుడు అలేటి ఎల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం జీహెచ్‌ఎంసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి, ఎల్లయ్య మాట్లాడుతూ... జీహెచ్‌ఎంసీలో మున్సిపల్ స్వీపింగ్ కార్మికులకు ఈఎస్ఐ ఉన్నా లేని పరిస్థితులు నెలకొనడం దారుణమన్నారు. జీహెచ్‌ఎంసీలో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదానికి గురైన వారికి వైద్య సేవలు, వైద్య సెలవులు ఇవ్వకుండా కార్మికులని తీవ్ర అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జీహెచ్‌ఎంసీ లో ఈఎస్ఐ, పీఎఫ్‌కు ప్రత్యేకమైన అధికారులు కేటాయించి ఈఎస్ఐ, పీఎం సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. జీహెచ్‌ఎంసీలో పని చేస్తూ రిటైర్ అయిన, కార్మికులకు పీఎఫ్ నుంచి కానీ ఈఎస్ఐ నుంచి కానీ ఎలాంటి బెనిఫిట్‌లు పెన్షన్లు అందడం లేదని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులని నిలదీశారు. అనేక మంది జీహెచ్‌ఎంపీ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ నుంచి గానీ పెన్షన్ తదితర బెనిఫిట్స్ ఏవీ ఇవ్వలేదని అన్నారు.. వేలాదిమంది పనిచేస్తున్న జీహెచ్‌ఎంసీలో ఈఎస్ఐ, పీఎఫ్‌కు ప్రత్యేక అధికారిని కేటాయించి వీరికి ఎప్పటికప్పుడు ఈఎస్ఐ నుంచి రావలసిన సౌకర్యాలు కలిపించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం ఆంధ్రప్రదేశ్‌లోలా తక్షణమే రూ. 21 వేలు ఇవ్వాలన్నారు. కనీస వేతనాన్ని రూ. 26 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ ఎం.వీరయ్య, జీహెచ్‌ఎంసీ యూనియన్ నాయకులు పి.శ్రీనివాస్, సైదులు, అంజమ్మ, శ్రీరాములు, రేణుక నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులవి పగటి కలలు

- మహేశ్వరం నుంచి మళ్లీ భారీ మెజారిటీతో గెలుస్తా
- మంత్రి సబితారెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన వారితో మంత్రి సబితారెడ్డి

మహేశ్వరం: నియోజకవర్గంలో తామే గెలుస్తామని బీజేపీ నాయకులు భావిస్తున్నారని, వారివి పగటి కలలే అని మంత్రి సబితారెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో తాను మహేశ్వరం నుంచి భారీ మెజారిటీ గెలవడం ఖాయమని అన్నారు. శుక్రవారం మండలంలోని సిరిగిరిపురం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు దండుగుల శ్రీశైలం, గండికోట వెంకటేష్, ఆకుల నర్సింహ తదితరులు బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్ అధ్యక్షతన మంత్రి సమక్షంలో ఆమె నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గంలో అధికారంలోకి వస్తామని బీజేపీ నేతలు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ పార్టీ యువకుల్లో మతవిద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోందన్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పని చేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. మహేశ్వరం గడ్డ సబితమ్మ అడ్డా అని అన్నారు. అంతకు ముందు పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు వేసి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

వారిపై చర్యలు తీసుకోండి



సీపీతో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు

హుడాకాంప్లెక్స్: గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కార్యదర్శి రావినూతల శశిధర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రాచకొండ కమిషనర్ డీ.ఎస్.చౌహాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కో కన్వీనర్ బి.సురేశ్‌కుమార్ మాట్లాడుతూ విజయవాడ, ఇబ్రహీంపట్నం హైవేలపై పికెట్ ఏర్పాటు చేసి గోవులను తరలిస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేయాలని కోరారు. యువత మత్తు, గంజాయి, డ్రగ్స్ తీసుకోకుండా చర్యలు తీసుకోవడంతో పాటు డ్రగ్స్ అక్రమ రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గోవుల రక్షణకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సుధాకర్, మురారి, సరూర్‌నగర్ డివిజన్ కన్వీనర్ శైలేష్ పాల్గొన్నారు.

తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్‌గా సాబేర్‌అలీ



తుర్కయంజాల్: తుర్కయంజాల్ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా ఎండి.సాబేర్‌అలీ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరిని సమన్వయం చేసుకుంటూ పాలనను ముందుకు తీసుకువెళ్తామన్నారు. కార్యాలయ సిబ్బందితో పాటు పలువురు ప్రజాప్రతినిధుల ఆయనకు పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

ఎస్సీ వర్గీకరణకు సహకరించండి

ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ నాయకుల వినతి



నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

మహేశ్వరం: ఎస్సీ వర్గీకరణకు సహకరించాలని ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీల ఎ, బీ, సీ, డీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత తీసుకోస్తామని మాదిగలకు హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు కావస్తున్నా హామీ అమలుకు నోచుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా మాదిగల ఆగ్రహానికి గురికాక ముందే బీజేపీ జిల్లా, రాష్ట్ర నాయకత్వం కేంద్ర కేంద్ర నాయకత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ నేతలు కోరారు. ఈ విషయాన్ని రాష్ట్ర, కేంద్ర నాయకత్వానికి తెలియజేస్తామని జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నేతలు రావుగళ్ల బాబు మాదిగ, మద్దిలేటి మాదిగ, శంకర్ రావుమాదిగ, కొత్తురు రమేష్ మాదిగ, బొర్ర రవి మాదిగ,కట్ట జగన్, బక్కని రవి మాదిగ, గణేష్ మాదిగ, ఎర్ర నవీన్ మాదిగ, ఎర్ర కృష్ణ మాదిగ, ఉపేందర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాసిటీ రద్దు చేయించి పాదయాత్ర చేపట్టండి

బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్



మాట్లాడుతున్న రవీందర్

యాచారం: భవిష్యత్‌లో ప్రాణకోటికి ప్రమాదకరంగా మారనున్న ఫార్మాసిటీని రద్దు చేయించి బీఆర్ఎస్ నేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ప్రగతి నివేదన పాదయాత్ర చేపడితే ప్రజలు హర్షిస్తారని బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని ఫార్మాసిటీని, మైనింగ్ జోన్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వంచే ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో చేపడుతున్న సంక్షేమ పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనేనని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన నిధులు శూన్యమని విమర్శించారు. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులు, దళితులకు దళిత బంధు పథకం వర్తింపజేసేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు రాజు, నరేశ్, సంగెం శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడం

బీజేపీ రాష్ట్ర మీడియా కన్వీనర్ సుధాకర్ శర్మ



సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌శర్మ



పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీవాణి

తుక్కుగూడ: రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి వీఆర్ఎస్ ఖాయమని బీజేపీ రాష్ట్ర మీడియా కన్వీనర్ వీ.సుధాకర్ శర్మ అన్నారు. శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని, ఈ భయంతోనే బీజేపీ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. సరూర్‌నగర్ బీజేపీ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిపై బీఆర్ఎస్ నాయకులు కేసులు పెట్టడం దారుణమన్నారు. ఆమెకు మద్దతుగా తాము పోలీస్‌స్టేషన్‌కు వచ్చినట్లు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గ సమస్యలపై తమ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు మంత్రిని, ఆ పార్టీ నాయకులను ప్రశ్నించడంతో వారు అసహనానికి గురై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. వారు ఎన్ని కేసులు పెట్టినా తమ భయపడమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మహేశ్వరం గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సరూర్‌నగర్ కార్పొరేటర్ శ్రీవాణి, మున్సిపల్ చైర్మన్ మధుమోహన్, నాయకులు సుదర్శన్‌రెడ్డి, పాపయ్యగౌడ్, శంకర్‌రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తున్నందుకే కేసులు

పహాడీషరీఫ్: తమపై అక్రమంగా బనాయించిన కేసులకు భయపడేదని లేదని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీవాణి అన్నారు. కేసుల విషయమై శుక్రవారం ఆమె పార్టీ శ్రేణులతో కలిసి పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్‌కు విచ్చేసిన వివరణ ఇచ్చుకున్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రశ్నిస్తున్నందుకే తనపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఆమె వెంట పార్టీ నాయకులు పాపయ్య గౌడ్, సుదర్శన్ రెడ్డి, శంకర్ రెడ్డి, సుధాకర్ శర్మ, మల్‌రెడ్డి, సురేశ్, మదన్మోహన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.